సరోజకు మార్చిన అంతిమ శ్వాస చాలా దగ్గరలో ఉంది.

"బత్తాయిలు ప్లాస్టిక్ బాగ్‌లో పెట్టు, సరోజా" అంటూ కారు స్టార్ట్ చేసింది రమ.

"యస్, మేడమ్" అంటూ బాక్ డోర్ తెరిచి కూర్చుంది.

వీథిలైట్లు వెలిగాయి. స్కూటర్లు, కార్లు, రిక్షాలు రొదచేస్తూ, పోటీగా వేగంగా పోతున్నాయి. వీథిలోని కోలాహలం పరాకాష్ఠ నందుకుంది.

"లిఫ్ట్, ప్లీజ్" అన్నాడో వ్యక్తి.

రమ అతనివైపు పరీక్షగా చూచింది. ఎర్రగా, ఎత్తుగా ఉన్న భారీవిగ్రహం! నిశితమయిన కళ్లు పీక్కుపోయాయి. అదుపు లేకుండా వికృతంగా పెరిగిన గడ్డం, మీసాలు అతని అందాన్ని కనుమరుగు చేశాయి. నిరాకరించబోయింది... అది ఆమె అలవాటు. కాని అతను "ప్లీజ్" అంటూంటే కాదనలేక, సరోజకు సైగ జేసింది.

ఆమె సైగ శిరసావహిస్తూ బాక్ డోర్ తెరిచి, అతన్ని రమ్మంది సరోజ.

మౌనంగా పోయి కూర్చున్నాడు.

కారు అతి వేగంగా వీథిలో వెళుతూంది. రమ హృదయం పరిపరివిధాలుగా పోయింది. నవ్వుకుంది. ఆ నవ్వు ఎంతో విచిత్రత ఆపాదించుకుంది. దాని అంతర్యం ఆమెకు తెలుసు. కొంటెగా అద్దంలో చూస్తూ కారు నడుపుతూంది.

"మీ పేరు?" అంది సరోజ, నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ.

"నాకు తెలియదు." తలఎత్తి కళ్ళు మూసుకున్నాడా వ్యక్తి.

సరోజ ఆశ్చర్యపోయింది.

రమ ఆలోచనకు అంతరాయం కలిగింది. ముందు అద్దంలోంచి అతన్ని చూస్తూ, "మీ రెటుపోవాలి?" అని ముక్తసరిగా అడిగింది.

"ఈ ప్రశ్నే మూడురోజులుగా ఆలోచించి పిచ్చివాణ్ణి అయ్యాను. నే నెక్కడ పుట్టానో నాకే తెలియదు. ఎందుకు పెరిగానో తెలియకుండా పెరిగాను. కాని చావాలనుకుంటే చావు రాదు..."

క్షణంసేపు మౌనందాల్చి, "నే నెక్కడ చావగలనో అక్కడికే తీసుకువెళ్లండి" అన్నాడు.

అతని సమాధానానికి రమ ఏదో అనబోయింది. అంతలో హారనుకొడుతూ వచ్చే లారీని చూచి, తమాయించుకుని సైడ్ ఇచ్చింది.

"మేడమ్, ఇతను పిచ్చివాడేమో?"

"నరూ, గోలచేయకు! ఏ వ్యక్తి ఏ కారణం లేకుండా నిరాశతో అర్థంలేకుండా మాట్లాడడు."

కారు వేగంగా పోతూంది. అంతకంటే వేగంగా ఆలోచించే రమ మస్తిష్కంలో ఆలోచనకు పిచ్చివాడు అంతరాయం కలిగించాడు. అతని మాటల్లో ప్రత్యేకత లేకపోయినా వాటిని జ్ఞాపకం చేసుకోలేకుండా ఉండలేకపోయింది. ఊరి పొలిమేర కారు అంధకారంలో నిశ్శబ్దాన్ని ఛేదించుకుంటూపోతూంటే, కుక్కలు లేచి పరిగెడుతున్నాయి.

కారు ఆగింది.

పేరు ప్రఖ్యాతులు, గుణసంపద వినిమాత్రమే హృదయాన్ని అర్పించుకున్న అతివకు, మనసుపడ్డవాడే పిచ్చివాడై, అగ్నిపరీక్షగా నిలిస్తే, ఎంత నిండుగుండెగానీ, నిబ్బరించుకోలేదు. కానీ, యదార్థం అనుకూలం అయితే తనువు మనసు పులకరించి, పరవశిస్తాయి. సుస్వరకల్పన కుప్రక్రమిస్తాయి.

అతను తుళ్లిపడి చూచాడు.

ఎదురుగా ఒక పెద్ద భవనం. అందులోని ట్యూబ్ లైట్ కాంతికిరణాలు గాజుకిటికీలగుండా కారుపైన ప్రసరిస్తున్నాయి.

సరోజ తలుపు తెరచి దిగమన్నట్టు సైగచేసింది.

అతను మౌనంగా దిగి ఎదురుగా ఉన్న బోర్డు చూస్తూ నిలబడ్డాడు. వరండాలో కూర్చున్న వ్యక్తులు ఏదో మాట్లాడుకుంటున్నారు.

"అలా చూస్తున్నావేం?" సరోజలో నిర్లక్ష్యం వ్యక్తమయింది.

"అదేమిటి?" బోర్డువైపు చేయిచూపాడు.

రమ ఆశ్చర్యపోయింది. అతని కళ్ళు, ముఖ వర్చస్సు చూస్తూంటే చాలా చదువుకున్నవాడని ఆమెకు గోచరమయింది.

"మీకు తెలియదా?" అదోలా చూస్తూ ప్రశ్నించింది రమ.

"తెలిస్తే, అడగటం ఎందుకూ?"

"దీన్ని ఆసుపత్రి అంటారు. ఇక పదండి!"

అతను ఆ విధంగానే లేచి నిలుచున్నాడు. రమను చూచి పరిగెత్తుకుంటూవచ్చి వినయంగా నమస్కరించాడు వార్డుబాయ్.

"రామయ్యా! ఇతణ్ణి లోపల పడెయ్యి" అంటూ విసుగు ప్రదర్శించింది సరోజ.

"ఇది ఆసుపత్రా...! అంటే చావు పుట్టుకల నిలయమన్నమాట! అయితే మీకా శ్రమ వద్దు. వేనే పోతా" అంటూ లోనికి నడిచాడు.

"అబ్బ, ఆయనగారు పోవటం ఏమోగాని నాకు చావు వచ్చినంత పనయింది, మేడమ్!"

"సరూ, నీవు నర్సువు, నేను డాక్టర్‌ను. మన ఇద్దరి అభిజాత్యాలు ఎప్పుడూ ఎదటివారి క్షేమం కోరతాయి. అదే మన వృత్తి. ఎంతోమంది అతి క్లిష్ట పరిస్థితుల్లో వస్తారు. వారిని ఓదార్చి, హృదయాలకు ఉపశమనం కలిగించి, గాయాలను మాన్పి బాగుచేసి పొగనంపితే అనాడే మనకు ఆత్మతృప్తి, మన వృత్తికి గౌరవం. ప్రతివారికి సానుభూతి చూపటం మన ధర్మం. అలాంటి మనమే చీదరించుకుంటే వారిని ఆదరించేది ఎవరు? అది సరే..., నీ డ్యూటీ ఇవ్వాళ ఉంది కదూ."

రమ కంఠంలో గాంభీర్యం అత్యున్నతమయిన స్థాయిలో ఊగిసలాడింది.

"యస్" అంది సరోజ ముఖం చిన్నబుచ్చుకుని.

"డాక్టర్ రవికాంత్ రాగానే ఇతణ్ణి మేల్‌వార్డులో చేర్పమన్నానని చెప్పు" అంటూ కారు స్టార్ట్‌చేసి ముందుకు పోనిచ్చింది. కారు పోయిన దిక్కే నిర్నిమేషంగా చూస్తూ చేసిన తప్పిదానికి కించపడింది సరోజ.

కారు రోడ్డుపై అతి వేగంగా పోతూంది. రమ మస్తిష్కంలో పిచ్చివాడు మెరిశాడు. పాపం, జీవితానికి దూరంగా ఉండాలని, చీకట్లో బ్రతకాలని ఆశిస్తాడే ఎందుకో?

"మానసిక వ్యథతో కుమిలే వ్యక్తిని బాగుచేయటం కష్టం! ఒకవేళ అతను బాగుపడితే ఆ డాక్టర్ పరిపూర్ణత చెందినట్టు చెప్పవచ్చు." అంటూండేది ప్రొఫెసర్ పార్థివ. ఆ పరిపూర్ణత్వం తనలో రావాలి! అనేక్‌కు పోటీగా నిలబడాలి.

అనేక్ మాట తలపుకు రాగానే దాచుకున్న సిగ్గు బుగ్గల్లో వ్యక్తమయింది.

* * *

"గుడ్‌మార్నింగ్, రమా!" కళ్లద్దాలు తీసి తుడుచుకుంటూ అన్నాడు రవికాంత్.

"మార్నింగ్, డాక్టర్" అంటూ చేతిలో స్టెతస్కోప్ టేబుల్‌మీద పెట్టి అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం పెట్టింది.

"అబ్బ, ఎటువంటి పేషంటును పంపించావండి, ఒకటే గోల! ఏమి చెప్పడు. చివరకు విసుగెత్తి అఫోఫిన్ ఇంజక్షన్ ఇచ్చి బయటికి వచ్చాను."

"అతన్ని ఏ వార్డులో చేర్చారు?"

"మేల్స్, రెండవ వార్డు మూడవ గదిలో 19వ మంచం. అతను మీకు తెలుసా?"

"తెలియదు. కాని ఒక వ్యక్తికి, వేరొక వ్యక్తికి ఉండే మానవత్వపు అనుబంధమే మా సంబంధం."

"చంపారండీ! మీకు తగిలిందా పిచ్చి! అయితే ఆ కేస్ మీరే చూడండి" అంటూ నవ్వాడు కాంత్.

ఆ నవ్వులో నవ్వు కలిపింది రమ.

"చూడండి, రమగారూ, మీరు చాలా అదృష్టవంతులు. అందుకే మీరు అనేక్‌కు శ్రీమతి కాబోతున్నారు."

రమ సిగ్గుతో తల వంచుకుంది.

"మీకు అనేక్ పరిచయమా?" ప్రశ్నించింది.

"లేదు. నేను వరంగల్ గాంధీ మెమోరియల్ హాస్పిటల్‌లో ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్‌గా జాయిన్ అయిన నాలుగురోజులక్రితమే ఆయనగారు ఎఫ్. ఆర్. సి. ఎస్.కై అమెరికా వెళ్లాడు. అతను అదే హాస్పిటల్లో న్యూ స్పెషలిస్ట్‌గా ఉండేవాడు. అతను శాంతం, గాంభీర్యం కలిపిపోసిన నిండు విగ్రహం అట! అతని హస్తనైపుణ్యంతో బాగుపడ్డవాళ్లలో మా తాతగారు ఒకరు."

క్షణంసేపు ఆగి అన్నాడు: "అతను తన రోగుల మానసికార్థిక కష్టనిష్ఠూరాలు పరిశీలించి సహాయం చేస్తుండేవాడని అంటూండేవారు. మీరు మరీ అంత తల వంచుకోవటం నాకు బాగాలేదు. మీరు, వారిని చూచారా?"

"నే చూడలేదు. మా నాన్నగారు, వారి తాతగారు

## బాబు అరవింద




కలిసి సంబంధం నిశ్చయించారట. నే చూచినా చూడక పోయినా, వారు ఒప్పుకుంటే —"

"మీరు వారికి శ్రీమతి అవుతారు" అంటూ నవ్వుతూ, "కంగ్రాట్యులేషన్స్" అన్నాడు.

"థాంక్స్" అనలేకపోయింది.

వారి సంభాషణకు అంతరాయం కలిగిస్తూ "సార్" అంటూ ఓ నర్సు గదిలో కాలుబెట్టింది.

రవికాంత్, రమ గంభీరవదనులయ్యారు.

"ఫిమేల్ వార్డు, రూం నెంబరు 21 లో పేషంట్‌కు చాలా ప్రమాదంగా ఉంది, మేడమ్."

"అలాగా! అయితే, వస్తున్నా!" అంటూ స్టెతస్కోప్‌తో బయటకు వచ్చింది. ఫిమేల్‌వార్డుకు ఆ గది నుండి రెండు రకాలుగా పోవచ్చు. ఒకదారి ఎడమ వైపుగుండా, మరిఒకటి మేల్‌వార్డుగుండా.

రమ మేల్‌వార్డుగుండా పోతూ వార్డు నెంబరు **2**, మూడవ గదిదగ్గిరికి వచ్చింది. కాళ్ళు ముందుకు సాగలేదు. గదిలో కాళ్ళుపెట్టి 19 వ మంచంమీద పేషంటును చూచింది. నిద్రనుండి క్షణంక్రితం తేరుకున్నాడు కాబోలు, కళ్ళు నలుపుకుంటూ ఎక్కి కిటికీలోంచి కాంపౌండులోని క్రోటన్సు పూలను చూడ సాగాడు. అతని మంచందగ్గిరికి వచ్చింది రమ.

# ప్రజాస్వామ్యం: పెద్దల ప్రవచనాలు

## స్వాతంత్ర్యపథం

సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ప్రజలందరికీ పదిలపరచుకొనటానికి భావ, వాక్, విశ్వాస, మత, ఆరాధనాస్వాతంత్ర్యాలను, అందరికీ సమాన అవకాశాలను, ప్రతిపత్తిని పదిలపరచుకొనటానికి, ప్రజలందరి మధ్య భ్రాతృభావాన్ని పెంపొందించుకొనడానికి, వ్యక్తి గౌరవాన్ని, దేశాల ఐకమత్యాన్ని పదిలపరచుకొనడానికి . . .

—భారత రాజ్యాంగ చట్టం ఉపోద్ఘాతం

## వ్యక్తి స్వేచ్ఛ

మానవనిర్మితశాసనాలనైనా, దైవశాసనాలనైనా మనఃపూర్వకంగా శిరసావహించేవారికెవరికైనా ప్రజాస్వామ్యం అనేది సహజంగా వచ్చుతుంది. వ్యక్తి స్వేచ్ఛకు నేను విలువ ఇస్తాను. అయితే మానవుడు సంఘజీవి అనే విషయం మరచిపోరాదు. తన వ్యక్తిగత అభిమతాలను సామాజికాభివృద్ధి అవసరాలతో సరిపెట్టుకోగలగటంవల్లనే మానవుడు ఇప్పటి ఈ దశకు పెరిగాడు. సంఘశ్రేయస్సుకోసం సామాజిక నిబంధనలను ఐచ్ఛికంగా శిరసావహించడం వ్యక్తికీ, అతని సమాజానికీ ఉభయతారకం.

—మహాత్మా గాంధీ

## కర్తవ్యం

భారతీయులకు తమలో తమకు ఏవో భేదాభిప్రాయాలు ఉన్నంతమాత్రాన అందరికీ కావలసిన లక్ష్యసాధనలో వారు పరస్పరం సహకరించుకోరని అనుకొనటం తప్పు. మన రాజకీయనాయకుల ముందున్న కర్తవ్యం భేదాభిప్రాయాలన్నిటినీ తొలగించ ప్రయత్నిస్తూ ఉండడంకాదు. భిన్నభావాలు కలవారిని ఒక త్రాటిమీద నడిపించి అందరికీ కావలసిన అసలు లక్ష్యాన్ని సాధించడమే మన కర్తవ్యం.

—తిలక్

## కర్తవ్యం

దైహికంగా ఎంత అబలులైనప్పటికి ప్రతి స్త్రీ, పురుషుడు తమ ఆత్మగౌరవానికీ, స్వేచ్ఛకు తామే సంరక్షకులన్న భావం మానవ కుటుంబంలో అందరిలోనూ కల్పించగలగడం నా కర్తవ్యం.

—మహాత్మా గాంధీ

## లక్ష్యం

ఈ దేశంలో ప్రజాస్వామ్య స్థాపన మన లక్ష్యం. సర్వ స్వతంత్రంగా భారతావని మనుగడ మన లక్ష్యం. ప్రజాస్వామ్య సిద్ధాంతానికీ, నిజమైన, సిసలైన ప్రజాస్వామ్య సిద్ధాంతానికి రాజకీయ ప్రజాస్వామ్యమేకాదు, ఆర్థిక ప్రజాస్వామ్యానికిసైతం వ్యతిరేకమైన ప్రతిదానిని మనం వ్యతిరేకిస్తాము. ఈ దేశంలో మరే ఇతర సిద్ధాంతాలను, పద్ధతులను ఎవరు రుద్దజూచినా ప్రతిఘటిస్తాము.

—జవాహర్‌లాల్ నెహ్రూ

## ప్రతిపక్షం

పటిష్ఠమైన ప్రజాస్వామ్యానికి భావ, వాక్‌స్వాతంత్ర్యాలు ఉండాలి. అల్పసంఖ్యాక వర్గం అభిప్రాయాలను గౌరవించాలి. నిజమైన ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం అంటూ ఉండి తీరుతుంది. ప్రతిపక్షానికి ఒకవేళ సంఖ్యాబలం లేనంతమాత్రాన దానికి రాజకీయ విజ్ఞత లేనట్లు కాదు.

—డాక్టర్ రాధాకృష్ణన్

## సంస్కృతీ స్రవంతి

నా ఇంటిని నాలుగువైపులా దిగ్బంధనం చేసుకోవాలనుకొనను. కిటికీలు మూసివేసుకొనను. అన్ని దేశాల సంస్కృతివీచికలు స్వేచ్ఛగా నా ఇంటివైపు వీచాలని కోరుకుంటాను. అయితే, అవేవీ నా సంస్కృతిని తొలగించడానికి అంగీకరించను. నా మతం కారాగారగృహం వంటిది కాదు. భగవంతుడు సృష్టించిన అందరికీ అందులో స్థానం ఉన్నది. అయితే జాతి, మత, వర ద్వేషాలకి అందులో తావులేదు.

—మహాత్మా గాంధీ

## ప్రజాస్వామ్యానికి పరీక్ష

ఒక దేశ ప్రజలలో ఎక్కువమంది వోటు చేసినంతమాత్రాన అది ప్రజాస్వామ్య ప్రభుత్వం అనిపించుకోదు. అందరూ ఒకే పార్టీ అభ్యర్థులకు వోటువేయాలని శాసించేది ప్రజాస్వామ్యం కాదు. ప్రజలకు ప్రజాస్వామిక హక్కులు ఉన్నావా లేవా, వ్యతిరేకులకుసైతం భావ, వాక్, సంఘస్వాతంత్ర్యం ఉన్నదా అనేది ప్రజాస్వామ్యానికి పరీక్ష. మరొక రాజకీయ పక్షాన్ని ఉండనీయని పక్షం, తనలో భిన్నభావాలకు అవకాశం యివ్వని పక్షం, ప్రజలు ఎన్నుకొన్నదే అయినప్పటికీ, అది ప్రజాస్వామ్యం కాజాలదు.

—డాక్టర్ రాధాకృష్ణన్

ఆ గదిలోకి రావటం ఆమె కదే మొదటిసారి.

ఆ గదిలో నర్సులు ముసిముసినవ్వులు నవ్వుకుంటూ మూగసైగలు చేసుకున్నారు. ఎవరో ఆ గదిలో దగ్గారు.

"ఎలా ఉన్నారు?"

"ఇంకా ఎందుకు చావలేదా అని బాధపడుతున్నా."

అదోలా నవ్వింది డాక్టర్ రమ.

"మీరు చాలా విచిత్రమయినవారేనే! మీకు చావు అంటే చాలా ఇష్టమా?"

వెర్రగా, కోలగా ఉన్న ముఖాన్ని దస్తీతో తుడుచుకుంది రమ.

"అవును. బతకాలని ఆశించని ప్రతివాడు చావుకు నిరీక్షిస్తాడు. కాదంటారా?" అన్నాడు కిటికీవైపు చూస్తూ.

"ఆశలు భవిష్యత్తు సోపానాలు. అవి ఫలించాలంటే బతకటం అవసరం."

"డాక్టర్, నాకో సహాయం చేస్తారా?" అన్నాడు వినయంగా తనవైపు తిరిగి.

"మీ బాగు కోరే వ్యక్తిగా . . . తప్పకుండా..."

వికసించి, గాలికి ఊగే క్రోటన్సుపూలను అతను పరీక్షగా చూస్తూ, "చూడండి, ఆ పూలు ఎంత పిచ్చివో. వసంతం వచ్చిందని హుషారుగా నవ్వుతున్నాయి. వాటి అందానికి ముగ్ధురాలయి ఏ నర్సో వాటిని చెట్టునుండి తెంపి అధోగతిపాలు చేస్తుందని తెలియదు. కాని నేను మనిషిని. నాలో ఆత్మగౌరవం ఉంది. నన్ను మృత్యువు తన కరాళ కబంధ హస్తాల్లో ఇరికించుకుని చంపేముందు నేనే చావాలని ఉంది. నాకు విషం ఇప్పిస్తారా, డాక్టర్" అని కోరాడు.

ఆవేదనాభరితమయిన అతని మాటలు వింటూ రమ ఆశ్చర్యపడింది. అతను బతుకులేదంటాడు. కాని ఆ మాటల తీరు విద్యాహీనునికి రావటం కష్టం. పకాలుమని నవ్వేసి, "ఇంతేనా?" అంది.

ఆమెను చూస్తూ "అవును" అన్నాడు గంభీరంగా.

"అయితే నే చెప్పినట్లు చెయ్యాలి."

"తప్పకుండా."

"ముందు మీరు పడుకోండి."

" . . . ."

"ప్లీజ్ . . . పడుకోండి."

అతని బుష్‌షర్టు గుండీలు విప్పి స్టెతస్కోపుతో గుండె పరీక్షించింది. నాడి చూచింది. అందులో ఏమి మార్పు లేదు. అతను ఆరోగ్యవంతుడిలాగే ఉన్నాడు. బహుశా మానసికంగా బాధపడుతుంటాడని తలచింది.

"మిమ్మల్ని ఏమని పిలవాలి?"

"ఏ విధంగానయినా పిలవండి. కాని 'మీ' అంటే కోపం!"

చిరుమందహాసం ఆమె పెదవులపై మెదిలింది.

"పోనీ, బాబు అని పిలవనా!"

"బాబు, అబ్బ! ఎంత ముద్దుగా అన్నారండీ! మీరు ఇందాకా గుండెమీద చెయ్యివేసినప్పుడు నాశరీరం జలదరించింది, డాక్టర్. మిమ్మల్ని చూస్తూంటే నాకు తెలియని ఏదో ఇది . . ."

ఓరగా ఆమె కళ్లల్లోకి ఆశగా చూచాడు. రమ కూడా చలించింది. కాని వెంటనే తమాయించుకుని

"ఆల్‌రైట్, విశ్రాంతి తీసుకోండి" అంటూ లేచబోయింది.

"ఏమండి."

"ఊఁ—"

"మళ్లీ వస్తారా? మీరు రాకపోతే . . ."

అతని మాటలకు అంతరాయం కలిగిస్తూ "తప్పకుండా వస్తాను, బాబు" అంది.

ఎదురుగా అప్పుడే కంటికి ఆపరేషన్ చేసిన ఒక రోగిని వార్డుబాయ్ స్ట్రెచర్‌మీద తీసుకువచ్చి వేడుకో బెడుతున్నాడు.

"డామిట్!" అన్న కేకతో రమ, నర్సులు, వార్డు బాయ్, రోగులు భయకంపితులయినారు. గది ప్రతిధ్వనించింది. అంతా 19 వ మంచంవైపు చూశారు. బాబు రౌద్రరూపందాల్చి ఎర్రటి కళ్లతో తీక్ష్ణంగా చూస్తున్నాడు.

"బాబు . . ." రమ అదోలా అంది.

"వాట్, డాక్టర్! ఇంత పెద్ద హాస్పిటల్లో బాండేజీ కట్టడం రాని డాక్టర్లు ఉన్నారన్నమాట."

అందరూ ఆశ్చర్యపోయారు. అందరికంటే ఎక్కువ ఆశ్చర్యపోయింది డాక్టర్ రమ.

"నిజంగా పిచ్చివాడే" అన్నారు ఒక మూలనుండి.

"నీకు ఇప్పుడు తెలిసిందా?" అంది వేరొక కంఠం.

"నీ కెలా తెలుసు?" అంది రమ బాబు నుద్దేశిస్తూ.

అతను ఆశ్చ్యర్యపోయినట్టు పట్టించుకోనట్టు మంచంమీద కూర్చుని, "అనుభవం చెప్పింది" అన్నాడు.

"నేను నమ్మను."

"మీరు నమ్మినా, నమ్మకపోయినా నిజం అబద్ధం కాదు. నా జీవితంలో ఎన్నో మానసిక బాధలకు గురి అయ్యాను. అవన్నీ ఉపశమనం అనే బాండేజీ కట్టుతో నయమయ్యాయి. ఇప్పుడు గతం ఎందుకు? డాక్టర్, ఎందు కలా నావైపు విచిత్రంగా చూస్తారు?

నేను డాక్టర్‌ని అంటేమాత్రం మీరు నమ్ముతారా? ఒకవేళ మీరు నమ్మినా, లోకం నమ్ముతుందా?"

"బాబూ..." విసుగ్గా ఏదో అనబోయింది.

"డాక్టర్! మీరు అడగబోయేది నాకు తెలుసు. కాని అడిగి నన్ను విసిగించి పశువులా మార్చకండి ప్లీజ్" అంటూ కిటికీలోంచి తొంగి, అవతలకు చూడసాగాడు.

నిర్విణ్ణవదనంతో రమ వెళ్లిపోయింది.

* * *

రాత్రి తొమ్మిదిగంట లయింది.

కాంపౌండులోని కుక్క అరవసాగింది.

ఫిమేల్ వార్డులో ఫస్ట్ రౌండు కొట్టి తన గదికి వెళ్లి అలవాటు ప్రకారంగా డైరీ తీసి వ్రాసిన గత జీవితాన్ని తనివితీరా చదివింది. ఏదో వ్రాయబోయింది. బాబు కళ్లలో మెదిలాడు. ఉక్కగా ఉందని ఫాన్ ఆన్ చేసింది. కృత్రిమ వాయుతరంగాల ప్రాబల్యంచే డైరీ కాగితాలు రెపరెపలాడసాగాయి. అతన్ని గురించే ఆమె మస్తిష్కంలో ఆలోచనల కెరటాలు దొర్లసాగాయి. అతన్ని బాగుచెయ్యాలనే కుతూహలం కల్పిపోయింది. ఎంతోమంది రోగులు ఆమె చేతిలో బాగయ్యారు. వారిని గురించి ఏనాడు పట్టించుకోలేదు. ఇతన్ని గురించి ఆమెకు ఎందుకో ఇంత పట్టింపు? మరిచిపోదామన్నా అది వృథా ప్రయాసలా కనిపించింది. ఒకవేళ ఇదే వ్యక్తి అనేక్‌దగ్గర ఉంటే, తప్పక బాగు పడేవాడు. బాబులాంటివాళ్లు ఎంతోమంది అతని చేతిలో బాగయి ఉంటారు. అనేక్‌ని గురించి, అతనితో ఆమెకు కాబోయే వివాహం గురించి రకరకాలుగా ఆలోచించింది. కళ్లు మూసుకుంది. అతని పెద్ద పెద్ద బిరుదులని మనస్సులో చదువుకుంది. కాబోయే శ్రీవారి డిగ్రీ తలుచుకుని సిగ్గుతో నవ్వుకుంది.

మేల్‌వార్డులో గొడవ ప్రారంభం అయింది. వార్డుబాయ్‌ల కేకలు హెచ్చుస్థాయిలో ఉన్నాయి. రమ హఠాత్తుగా లేచి, బయటికి వచ్చింది. ఇద్దరు వార్డుబాయ్‌లమధ్య బాబు పెనుగులాడుతున్నాడు. ఆమె తెలియనంత వేగంతో నడిచి వారి దగ్గరికిచేరి, "బా. . ! బూ" అంది. కంఠంలో గాంభీర్యం, ఆందోళన ప్రకటితమయ్యాయి.

ఉచ్ఛ్వాస నిశ్వాసాలను ఛేదిస్తూ "నన్ను షాపం చేస్తావా?" అన్నాడు.

"నేనా?" ఆశ్చర్యంగా అడిగింది రమ.

"అవును. చావాలని ఆశించే నన్ను ఎందుకు బ్రతికిస్తున్నావు! ఎందుకు నా కీ చిత్రవధ?"

అర్థం అయినట్టు తల ఊపి, వార్డుబాయ్‌లతో బాబును తన రూంలో చేర్చమంది. భారంగా వారిని అనుసరిస్తూ తన గదికి చేరగానే, మిగిలినవారిని బయటికి పంపి గది తలుపులు వేసింది. ఎంతోమంది చూశారు. ఏవేవో అనుకున్నారు.

"బా, . . బూ, పశువులా ఇలా ప్రవర్తించటం బాగాలేదు."

"నన్ను మనిషిగా మార్చటం వృథా ప్రయాస." దగ్గరగా ఉన్న కుర్చీ లాక్కుని కూర్చున్నాడు.

"అది నా ధర్మం, బాబూ. నీవు తెలిసో, తెలియకో మాట్లాడుతున్నావు. నిన్ను మొదటిసారిగా చూసి నప్పుడే ఏదో అభిమానం నాలో కలిగింది. ఆ అభిమానం తోనే నీ కేస్ టేకప్ చేశాను. ఇది పిచ్చాసుపత్రికాదు. అయినా 'మానసికంగా బాధపడే వ్యక్తిని బాగుచేయగలను' అన్న ధీమాతో తీసుకుని, నీ బాగువల్ల నాకూ గౌరవం లభిస్తుందని ఆశించాను. డాక్టర్‌గా నా ధర్మాన్ని నెరవేర్చలేనప్పుడు, నన్ను చంపి, ఆ తరవాత నీ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించు." కళ్లలో నీళ్లు తిరుగుతూంటే అతనిముందు నిలుచుంది.

మనిషి అయిన ప్రతివాడి హృదయంలోను కరుణ తొణికిసలాడుతుంది. . . బాబు కళ్లు అశ్రుపూరితాలయినాయి.

"నన్ను క్షమించు, డాక్టర్. నాకు అక్కడ ఉండ బుద్ధికాలేదు. నాకు ఈ జీవితంలో ఎవ్వరూ లేరు. ఎంతో వేదనను నిక్షిప్తం చేసుకున్న హృదయం దవానలంగా మారి వేధిస్తోంది. మీరు మాట్లాడే మాటలు అమృతవర్షంలా ఉన్నాయి. మీరు చాలా శాంతమూర్తులు, డాక్టర్" అన్నాడు వినయంగా.

రమ హృదయం ద్రవించింది. ఒక అభాగ్యుని హృదయంలో ఆమెకు ఉన్నత స్థానం దొరకటం ఆమెకు కొత్త కాకపోయినా, బాబు విషయంలో ప్రత్యేకమయిన ఆసక్తి చూపింది.

"డాక్టర్! రేపే ఈ ఊరినుండి వెళ్లిపోతున్నాను."

# ప్రజాస్వామ్యం: పెద్దల ప్రవచనాలు

## ప్రజాస్వామ్యం అంటే...

ప్రజాస్వామ్యం అంటే ప్రజలు గొర్రెదాటు వలె వ్యవహరించే వ్యవస్థ కాదు. ప్రజాస్వామ్యంలో వ్యక్తి అభిప్రాయస్వేచ్ఛనూ, క్రియాస్వాతంత్ర్యాన్ని అప్రమత్తంగా కాపాడుకుంటాడు.

—మహాత్మా గాంధీ

## మంచి జీవితం

వ్యక్తులకు సమున్నత జీవితావకాశకల్పనమే ప్రజాస్వామ్యానికి పరమధ్యేయం. ఈ నిర్వచనం విషయంలో భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు. కాని మంచిజీవితం అంటే వ్యక్తుల ముఖ్యమైన ఆర్థికావసరాలు తీరటం, నిరంతర బాధలనుంచి వారికి విముక్తి కల్గించి వారిలోని సృజనశక్తి వికాసానికి అవకాశం కల్గించేదిగా ఉండటం అనటంలో సందేహం లేదు.

—జవాహర్‌లాల్ నెహ్రూ

## పార్లమెంటు కర్తవ్యం

సమాజంలో ఉన్న అసంతృప్తిని వెల్లడించడం పార్లమెంటు కర్తవ్యం. అంతేగాని, ప్రజా అసంతృప్తిని అణచిపెట్టడం కాదు. నిజమైన ప్రజాస్వామ్యంలో మన భావాలు స్వేచ్ఛగా, మనకు నచ్చనివాటికి వ్యతిరేకంగా ప్రసరించగలిగినంతవరకు మనం ద్వేషించే భావాలను సైతం సహిస్తాము.

—డాక్టర్ రాధాకృష్ణన్

## మన లక్ష్యాలు

ప్రజాస్వామ్యంలో క్రమశిక్షణ కావాలి. సహనం, పరస్పర గౌరవభావం ఉండాలి. స్వేచ్ఛను అనుభవించేవారు ఇతరుల స్వేచ్ఛను కూడా మన్నించాలి. ప్రజాస్వామ్యంలో పరస్పరం చర్చలద్వారా, నచ్చచెప్పుకొనటం ద్వారా మార్పులు చేసుకుంటారు, హింసాదౌర్జన్య పద్ధతులతో కాదు.

—జవాహర్‌లాల్ నెహ్రూ

## సహనం

ప్రజాస్వామ్యం అంటే సహనం. సహనం అంటే మనతో ఏకీభవించేవారిపట్ల సహనం కాదు. మనతో అంగీకరించనివారిపట్ల కూడా సహనం కావాలి.

—జవాహర్‌లాల్ నెహ్రూ

ఎన్నడూ ఆశించని, అనుకోని సంఘటన ఏదో జరిగిపోతున్నట్లు బాధపడింది, రమ.

"ఎందుకూ?"

"బ్రతుకుదామని. అదీ నాకోసంకాదు. నన్నుఅర్థించే వారికి సహాయం చేద్దామని" అంటూ కృతజ్ఞతా పూర్వకమయిన దృక్కులతో ఆమెను చూశాడు.

అప్రయత్నంగా బాబు రెండుచేతులు పట్టుకొని "నీ బాగుకు గర్వపడుతున్నాను" అంది.

"డాక్టర్! మీ పెళ్లికిమాత్రం నన్ను తప్పక పిలవాలి! ఆనాడు ఈ అభాగ్యుడు సమర్పించే చిన్న కానుక తప్పకుండా గ్రహించాలి" అన్నాడు ఆమె కళ్లలోకి తృప్తిగా చూస్తూ.

"అది ఏనాడో గ్రహించాను."

"ఏమిటి?"

"నీ మంచితనం."

అదోలా నవ్వి "వస్తా . . ." అంటూ తలుపు తెరుచుకుని రూమువైపు నడవసాగాడు.

కిటికీలోంచి తదేకంగా అతనివైపు చూడసాగింది రమ, దూరం అవుతున్న బాబు మసకేసిపోతున్నాడు. అతని ఎదురుగా వస్తూన్న డాక్టర్ శ్రీధర్ అతనితో మాట్లాడటం చూచి ఆశ్చర్యపోయింది.

శ్రీధర్ ఆ హాస్పిటల్లో డాక్టర్‌గా చేరి సంవత్సరం అయింది. వారంరోజులు సెలవుపెట్టి ఆ రోజే తిరిగి చేరాడు.

'శ్రీధర్‌కు బాబు తెలుసా?'

బాబుగురించి శ్రీధర్‌ను అడగాలి అని నిశ్చయించుకుంది రమ. అప్పటికే రాత్రి పదకొండుగంటలయింది. ఆలోచిస్తూనే తెలియకుండా నిద్రపోయింది.

* * *

యథాప్రకారంగా స్టెతస్కోప్ ఊపుకుంటూ, బాబు రూముకి వచ్చింది. అతని మంచం ఖాళీగా ఉంది. కారణం అడిగింది.

అతను గంటక్రితమే డిస్చార్జి చేయబడ్డాడని నర్స్ చెప్పింది.

అతను అన్నట్టు జరుగుతుందని ఆవిడ ఊహించలేకపోయింది. కాళ్లు కదపటం మానేసింది. మెదడు మొద్దుబారింది. యాంత్రికంగా వరండాలోనికి వచ్చింది.

"గుడ్‌మార్నింగ్, మేడమ్" అంటూ విష్‌చేశాడు శ్రీధర్.

"హలో . . . చూడండి, శ్రీధర్‌గారూ, ఇక్కడ ఉండే బాబు అనే పేషంటు తెలుసా?"

"బా . . . బా ?"

## చిత్రాల లో విచిత్రాలు - [illegible]




### స్వరాజ్య సూత్రం

నిజమైన ప్రజాస్వామ్యం లేక ప్రజల స్వరాజ్యం అసత్యమార్గాన, హింసామార్గాన ఎన్నడూ లభించదు. ఎందుకంటే ఆ మార్గాల పర్యవసానం ప్రతికూలుర నందరినీ అణచివేసి నిర్మూలించటంగా మారుతుంది.

— మహాత్మా గాంధీ

"అది నే పెట్టిన పేరులెండి. 19 వ మంచం పేషంటు."

"తెలుసా ఏమిటండి? ఆయనగారు నేను హౌస్ సర్జన్ చేస్తున్నపుడు నాకు బాస్" అన్నాడు.

"బాసా! . . ." ఆశ్చర్యపోయింది.

"అవును. ఈయనగారి పేరు అనేశ్ కుమార్!"

రమ గుండె ఆగినంతపనయింది. అనేశ్!...

శ్రీధర్ ఏమిటి అంటున్నాడు? ఆవిడకి అంతా అగమ్యంగా ఉంది. నిశ్చేష్టిత అయింది. శ్రీధర్ వెళ్లాడు. వరండాలో తిరిగే ఎంతోమంది విష్‌చేశారు. కాని ఆమె హృదయం బరువెక్కింది.

'అనేశ్ పిచ్చివాడా?'

తాను అహోరాత్రాలు అతనికై కలవరించింది. అతని ఒడిలో కరిగిపోవాలని ఊహించింది. తన దురదృష్టానికి నిందించుకుంది.

అలా ఎందుకయ్యాడు?

ఏమో?

హృదయం గోల చేయసాగింది.

బ్రతుకు ఆశ శిథిలమయితే కావేగా చివరి దశ! హృదయం పరిపరివిధాలుగా ఆలోచించసాగింది. ఈ ఉద్యోగానికి దూరంగా ఉండాలని నిర్ణయం చేసుకుంది.

"మేడమ్, మీ రూములో ఎవరో మీకోసం వేచిఉన్నారు" అంది ఓ నర్సు.

ఎవరో ఒకరు! ఏదో జబ్బుకు ట్రీట్‌మెంట్. ఛీ ... ఛీ ... తన హృదయం బాధపడుతున్నా వాళ్ళకేం? యాంత్రికంగా తన రూమువైపు నడిచింది. ఎదురుగా ఉన్న స్ప్రింగ్‌డోర్ తెరుచుకుంది. ఆశ్చర్యచకితురాలయింది. అతనివైపు అలా చూస్తూ ఉండిపోయింది.

క్రితంవరకు గడ్డాలు, మీసాలతో ఉన్న బాబు షేవ్ చేసుకుని, టాయిలెట్ అయి, ముదురు ఆకుపచ్చ టెరిలిన్ సూట్‌లో హుందాగా కనిపించాడు.

సిగ్గుతో రమ తల వంచుకుంది.

అనేక్ ఆమెదగ్గరికి వస్తూ, "నేను నువ్వు అనుకుండే బాబునుకాదు, రమా!" అన్నాడు.

"తెలుసు. స్పెషలిస్ట్ అండ్ డ్రామాటిస్ట్" అంది తల వంచుకుని బొటనవేలితో భూమిమీద వ్రాస్తూ.

"నన్ను క్షమించు, రమా." ఆమెను దగ్గిరికి చేరదీశాడు.

"ఛా, అదేం మాటలండీ" అంటూ అతని హృదయానికి హత్తుకుపోయింది.

ఆమెలో ఉద్రేకం పొంగిపోయింది. "మీరు చాలా బాగా నటించారండీ."

అదోలా నవ్వాడు.

"నటన క్షణికమయినా, నీ హృదయం ఔన్నత్యం, స్వభావం తెలుసుకోగలిగాను. వివాహం తరవాత పడే బాధలకంటే ముందే పరీక్షించుకోవటం అన్నివిధాల మంచిది అని నా అభిప్రాయం. నేను స్థాపించబోయే ఆసుపత్రికి మనం ఇద్దరం రెండు బండిచక్రాల్లా ఉండి అనాధులకు ఆశలు కల్పిద్దాం."

అనేక్ ఒడిలో రమ మాట్లాడలేకపోయింది. మాట్లాడే అవసరం లేకపోయింది. మెల్లిగా తేరుకుంటూ "పరీక్ష అయిందా?" అంది.

"ఇంకా ఒక్క పరీక్ష" అంటూ కన్ను గీటాడు.

రమలో సిగ్గుదొంతరలు అధికమయ్యాయి. రెండు చేతులతో ముఖం కప్పేసుకుంది. వారి ప్రేమానుభూతికి కాంపౌండులోని క్రోటన్సుపూలు నవ్వుకున్నాయి! ★

కొత్త శీర్షిక — వచ్చేవారం ఆరంభం

## ఘన పరాజయాలు

ఘన విజయాలలాగే ఘన పరాజయాలుకూడా ఉగ్గడింపదగినవెన్నో ఉన్నవి. అభిమన్యుడు ఓడినా మహా వీరుడే.

అలాంటి అత్యాసక్తికరమైన ఆధునిక ఘన పరాజయాలను గూర్చిన కొన్ని వివరాలను వరుసగా తెలియజేసే ఈ శీర్షికను వచ్చే సంచికనుంచి ఆరంభించనున్నాము.

—ఎడిటర్

### గమనిక

మామూలుగా ప్రచురణకు రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు-2' కు పంపవలసి ఉన్నది; పోటీలకు అయితే కవరుమీద పోటీపేరు స్పష్టంగా వ్రాయాలి.

వాయిదాలమీద ట్రాన్సిస్టర్లు

వెలకు రు. 30/- ల వాయిదా చెల్లబడిమీద 'నేషనల్' పోర్టబుల్ 3 బాండ్లు ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టరు వగులనట్టి ప్లాస్టిక్ కాబినెట్‌లో పొందండి. వ్రాయండి.



JAGSON AGENCIES (APV-88)
P. B. 1212, Delhi-6.

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
69 సంవత్సరములనుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు-17.

3 నెలలవరకు ఉచిత బహుమతి

క్రీం సౌందర్యము కాశ్మీర్ ఆర్టు చీరెలు. ఆకర్షణీయమైన సరికొత్త డిజైన్లు, రంగులలో సిల్కును తలదాగావచ్చినవి. పెద్ద సైజు. మా వద్ద మాత్రమే ఉన్నవి. వెల ఒక్క చీరె రు. 11/- లు 2 చీరెలు రు. 20/- లు, 3 చీరెలు రు. 28/- లు, 4 చీరెలు రు. 36/- లు, రెండు లేక ఎక్కువచీరెలు ఆర్డరిచ్చిన వారికి ఒక [illegible] ఉచితం. ఆర్డర్లు పోస్టుపార్శిలుద్వారా పంపబడును



ARVIND AGENCIES (AP-22)
Post Box 1408, Delhi-6.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

## ముఖ్య గమనిక

మాకు పంపే వ్యాసాలు, కథలు, చిత్రాలు వగైరాలతోపాటు తగినన్ని స్టాంపులు అంటించి, తమ అడ్రసు వ్రాసిన కవరు పంపాలి. అలాంటప్పుడే ప్రచురించలేనివాటిని వెనక్కు పంపడం జరుగుతుంది.

ఆమోదించినవాటి విషయం వారికి తెలియపరుస్తాము.

స్టాంపులతోడి కవర్లు పంపకుండా తర్వాత వాటి విషయమై ఉత్తరాలు వ్రాస్తే ప్రయోజనంలేదు.

—ఎడిటర్